విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 8 అక్టోబరు 2024 8 పేజీలు

జిల్లాలో పకడ్బందీగా

ఉచిత ఇసుక విధానం అమలు

ఇప్పటి వరకు 92 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయం సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలసి ఇసుక విధానానికి సంబంధిం చిన విలేఖరుల సమావేశం నిర్వహించారు.

2

ఎలాంటి పొరపాట్లు లేకుండా...

హేతుబద్ధంగా భూ సర్వే చేపట్టాలి : కలెక్టర్

పిజిఆర్ఎస్ మరియు భూ సమస్యలను ప్రాధాన్యత అంశాలుగా తీసుకొని రెవెన్యూ సిబ్బంది అత్యంత నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే పిజిఆర్ఎస్‌లో వచ్చే భూ సమస్యల అర్జీలు రీ ఓపెన్ కాకుండా అత్యంత నాణ్యతతో పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలసి భూ సమస్యలు, భూ సర్వే కి సంబంధించి పీజీ ఆర్ఎస్‌లో వచ్చు అర్జీలుపై ఆర్డిలు, జిల్లా ల్యాండ్, భూ రికార్డ్స్ ఏడి, మండల తహశీల్దార్లు, మండల సర్వేయర్ల, డిప్యూటీ తహశీ ల్దార్లు, విఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే పిజిఆర్ ఎస్‌లో వచ్చే భూ సమస్యల అర్జీలు రీ ఓపెన్ కాకుండా అత్యంత నాణ్యతతో పరిష్కారం చేయా లని, జిల్లాలో ఉన్నటువంటి భూ సమస్యలపై రెవెన్యూ యంత్రాం గం ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. మండల స్థాయిలో తహశీల్దార్ల తోపాటు క్రింది స్థాయి రెవెన్యూ సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా భూ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత ఆర్డీవోలను, తహశీల్దార్లను,

2

కల్పవృక్ష వాహనంపై వేణుగోపాలస్వామి అలంకారంలో

శ్రీ మలయప్ప

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి వేణుగోపాలస్వామి అలంకారంలో కల్పవ ృక్ష వాహనంపై భక్తులకు అభయమి చ్చారు వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బ ృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. కల్పవ ృక్ష వాహనం ఐహిక ఫల ప్రాప్తి క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉదపేంచాయి. వాటిలో కల్పవ ృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వ ృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవ ృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవ ృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం శ్రీవారు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకటయ్యచౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం యుద్ధాలను నివారిద్దాం

అగ్రరాజ్యం ఆధిపత్యం కోసమే యుద్ధాలు - సంఘీభావ సదస్సులో వక్తలు

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసమే అగ్రరాజ్యం అమెరికా యుద్ధాలను ప్రేరేపిస్తోందని, ప్రపంచ శాంతి కోసం యుద్ధాలను నిలువరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తిరుపతి వేమన్న విజ్ఞాన కేంద్రంలో గాజా పై ఇజ్రాయిల్ ఆటవిక దాడులు,

2

గాజాలో దాడులు ఆపాలి - సిపిఐ సిపిఎం కలెక్టరేట్ ఎదుట నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: గాజాపై ఇజ్రాయెల్ ఆటవిక దాడులు మొదలు పెట్టి ఏడాది అవుతున్న సందర్భంగా తక్షణమే ఈ యుద్ధాన్ని ఆపాలని సోమవారం కలెక్టరేట్ వద్ద సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, వాడ గంగరాజు లు మాట్లాడుతూ కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు

2

యుద్ధాలను నివారిద్దాం

(మొదటి పేజీ తరువాయి) యుద్ధాన్ని ఆపాలనే నినాదంతో సంఘీభావ సదస్సును సోమవారం నిర్వహించారు. సిపిఎం నగర్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ భూభాగమే లేనివారు, శరణార్థు లుగా ఆయా దేశాల్లో తలదాచుకుంటున్న వారికి పాలస్తీనియన్లు కొంత భూభాగాన్ని ఇచ్చి, ఇజ్రాయిల్ దేశం ఏర్పాటుకు సహకరిస్తే, అలాంటి వారిపైనే ఇజ్రాయిల్ దాడులు జరగడం సోచనీయమన్నారు. ఇలాంటి దాడులను ఎర్రజెండా వ్యతిరేకిస్తుందన్నారు. ఇజ్రాయులకు అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తూ 12,400 కోట్ల డాలర్లను ఇప్పటికే అందజేసిందని, ఈ యుద్ధం కోసం మరో నాలుగు వేల కోట్ల డాలర్లను ఇచ్చేందుకు సిద్ధపడుతుందని తెలిపారు. అమెరికా సహకారంతో యుద్ధం పేరుతో ఇజ్రాయిల్ 42 వేల మందిని హతమార్చిందన్నారు. అందులో 16 వేల మంది చిన్నారులు 6000 మంది మహిళలు ఉన్నారని, స్కూల్స్ ఆసుపత్రులు ప్రజలు తలదాచుకున్న వారిని వెతికి మరీ చంపారని గుర్తు చేశారు. అమెరికా ప్రధాన ఆదాయం ఆయుధాలు ద్వారానే వస్తుందని, ఆ ఆయుధాలను మార్కెట్లో విక్రయించుకునేందుకు యుద్ధాలను సృష్టిస్తుందని విమర్శించారు. ప్రపంచ యుద్ధంగా మారుతున్న ఈ యుద్ధాలను ఆపుదామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, శివారెడ్డి, విశ్వనాథ్, వైసీపీ నాయకులు సఫీ మహమ్మద్ ఖాదరి, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, ఎస్‌యుసిఐ నాయకులు హరీష్, సిపిఐ ఎంఎల్ నాయకులు సత్తార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సాయి లక్ష్మి, సుభాష్ చంద్రబోస్ ఫౌండేషన్ నాయకులు అజీమ్ భాష ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గాజాలో దాడులు ఆపాలి

(మొదటి పేజీ తరువాయి) స్వస్తిపలకాలని డిమాండ్ చేశారు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై విచక్షణారహితంగా దాడులకు దిగింది. ఫలితంగా 42 వేల మందికి పైగా పాలస్తీనీయులు మరణించారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి చిన్నారులు వేలాదిమంది అనాథలుగామా రారు. వాస్తవానికి ఈ సంఖ్య ఆగస్టు 6 నాటికి 85 వేలకు పైగా ఉండవచ్చని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసింది. ఇందులో ప్రత్యక్ష, పరోక్ష మరణాలు రెండూ ఉన్నాయి. ఇజ్రాయెల్ ఈ యుద్ధోన్మాద చర్యలుజాతి నిర్మూలనకు దారితీస్తుందని ఏడాది జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానం వ్యాఖ్యానించిందన్నారు. కాల్పుల విరమణకోసం జరుగుతున్న అర్థవంతమైన అన్ని చర్చలను ఇజ్రాయెల్ తొక్కేస్తూ మరోవైపు ఏడాది పొడగునా దాడి కొనసాగిస్తున్నది. గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న ఈ ఊచకోత, రాక్షసత్వాన్ని నిరసిస్తూ తక్షణమే యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా వామ పక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘీభావ కార్యక్రమంలో ప్రజలందరూ యుద్ధాన్ని వ్యతిరేకించి ప్రజల ప్రాణాలను కాపాడే పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా గాజా ప్రజలకు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు నాయకులు ఎల్లప్ప రమణ సిపిఐ నాయకులు మణి, గోపీనాథ్, దాసరి చంద్ర, సత్యమూర్తి, విజయ గౌరీ, రమాదేవి, కుమారి, జమీలాబి, పెద్ద రెడ్డి కవిత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానం అమలు

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ధరకు ఇసుకను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, జిల్లాలో ప్రస్తుతం 88,530 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని, ఇందులో 9,382 మెట్రిక్ టన్నుల ఇసుక బిఎన్ఆర్ పేట, పాలారు స్టాక్ యార్డ్ నందు 79,148 మెట్రిక్ టన్నులు, దిగువమాసపల్లి స్టాక్ యార్డ్ నందు కలదని, ఇసుక ఉచితమని, ఇందుకు సంబంధించి జిల్లాలో రవాణా శాఖ, మైన్స్, సంబంధిత శాఖ అధికారులతో ఏర్పాటైన కమిటీ స్థిరమైన రవాణా ఛార్జీలతో కలిసి ఇసుకను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 92 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం జరిగిందని, ఇసుక అక్రమ రవాణా కట్టడికి పూర్తి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇసుక బుకింగ్‌కు సంబంధించి ఏపీ శాండ్ మేనేజ్మెంట్ సిస్టంని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని, ఆన్లైన్ లో ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా, ఇసుక తవ్వకాలు చేస్తున్నా తమకు సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 08572 299509 కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పనుల నిమిత్తం గ్రామస్తులు ఇసుకను వినియోగించుకోవచ్చునని ఇందుకోసం జిల్లాలోని 20 మండలాల్లో 44 గ్రామాలను గుర్తించడం జరిగిందని, గత 45 రోజులలో 6 వాహనాలను సీజ్ చేసి రూ. 3,60,000 పెనాల్టీని వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని విలేకర్ల సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, మైన్స్ డిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

హేతుబద్ధంగా భూ సర్వే చేపట్టాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)మండల సర్వేయర్ల, విఆర్ఓ లను ఆదేశం చారు. పిజిఆర్ఎస్ మరియు భూములకు సంబంధించిన అంశాలను ప్రాధాన్యత అంశాలుగా తీసుకొని సత్వరమే అత్యంత నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. తహశీల్దార్లు మండల పరిధిలో క్షేత్ర స్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, కోర్టు కేసులు, లోకాయుక్త, ఆర్‌టీఐ, డిసిప్లినరీ కేసులు, ఆర్ఓఆర్ తదితర అంశాలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ పెంచల కిశోర్, ఆర్‌డిఓ లు, జిల్లా ల్యాండ్ అండ్ భూ రికార్డుల ఏడి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత

విశాలాంధ్ర-గూడూరు: రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి చదువు కొరకు పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా ఇసనాక శ్రీనివాసులు రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఇసనాక మహేష్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలో బి.ఎస్సీ చదువుతున్న నీరజ అను పేద విద్యార్థినికి క్లబ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, దువ్వూరు రవీంద్రా రెడ్డి, కృష్ణం రాజు, విజయభాస్కర్ రెడ్డి బాబు సనత్ రెడ్డి, వాసు, బొమ్మిడి శ్రీనివాసులు, రాంప్రసాద్, బలరామి రెడ్డి, నాగులు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి దేవీ అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-వి.కోట: దశరాను పురస్కరించుకుని దేవీ నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న దుర్గామాత ఆలయంలో సోమవారం అమ్మవారు విజయలక్ష్మి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక దుర్గమ్మ ఆలయంలో పదమూడవ ఏట నిర్వహిస్తున్న దశరా ఉత్సవాలలో ఏ యేడుకా యేడు పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా ఆలయంలో సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు దర్శనం భాగ్యంతో పాటు తీర్థ ప్రసాదాలు అదజేస్తున్నారు.

ఎంపీడీవో ప్రమీల రాణిని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన oగా బాధ్యతలు చేపట్టిన ప్రమీల రాణిని శాల్వాతోసత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేసినారు. మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎంపీడీవోకి అభినందనలు తెలియజే శారు. ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ప్రమీల రాణి నేను మండల నాయకులు మరియు కార్యకర్తలు సమన్వాయ పాలన చేస్తానని ప్రతి పేదవాడికి పథకాలు అన్ని అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామర ప్రసాద్ నాయుడు, శేఖర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, నరేంద్ర, పోలయ్య, ఉదయ్ నాయుడు, గురవయ్య, యుగంధర్, పరశురాం, శివ, వాసు తదితరులు పాల్గొన్నారు.

మహా చండీగ అవతారమెత్తిన వైష్ణవి దేవి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రం కుదిపట్ల స్వయంభు వైష్ణవి దేవి మహా చండీ అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. దసరా మహోత్సవాలలో భాగంగా 5వ రోజున అమ్మవారికి ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో విశేష అభిషేకము మహా చండి అలంకరణ గావించారు. ఇక్కడి నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.

దాడి కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో అక్టోబర్ 2వ తేదీ జరిగిన ఆంజనేయ స్వామి జెండా పండుగ గ్రామోత్సవంలో ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారిని కోర్టులో ప్రవేశపెట్టినట్లు వన్ టౌన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. గూడూరు పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు మీడియా సమావేశం నిర్వహించారు. గూడూరు పట్టణంలో అక్టోబర్ 2వ తేదీన జరిగిన ఆంజనేయస్వామి జెండా పండుగ గ్రామోత్సవంలో పాల్గొన్న పట్టణానికి చెందిన అబ్దుల్లా రెహమాన్ అనే యువకుని పై పెద్ద మసీదు ప్రాంతంలో జెండా గ్రామోత్సవంలో డాన్స్ వేసే విషయంలో రాగిపాటి శ్రీనాథ్ అనే పట్టణానికి చెందిన మరొక యువకుడు గొడవపడ్డారు. ఈ క్రమంలో శ్రీనాథ్ కత్తితో అబ్దుల్లా రెహ మాన్ పై దాడి చేసి గాయపరిచి పారిపోయాడని తెలిపారు. రెహమాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన శ్రీనాధుని తాళమ్మ గుడి సమీపంలో పోలీసులు అరెస్టు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా జెండా పండుగ గ్రామోత్సవంలో చిన్న మసీదు ప్రాంతంలో పట్టణానికి చెందిన హరీష్, యశ్వంత్ అనే ఇద్దరు యువకులు పాల్గొన్నారు అన్నారు. పట్టణానికి చెందిన మనోజ్, ఓ మైనర్ బాలుడు కలిసి హరీష్ యశ్వంతులపై దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని వన్ టౌన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. ఈ రెండు కేసుల్లో ముద్దాయిలను పోలీసులు అదుపులో తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.

నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల ఎంపీడీవోగా శివరాజన్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. శివరాజన్ గతంలో ఈవోపీఆర్డిగా మండలంలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో మండలంలో విధులు నిర్వహించిన అనుభవం ఉండటంతో అన్ని శాఖలు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివరా జన్‌ను మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గోవింద గౌడ్, సీనియర్ నాయకులు సాంబశివ నాయుడు, ఇతర నాయకులు ఘనంగా సన్మానించారు.

సంతాన లక్ష్మి దేవి అవతారంలో అల్లి యల్లమ్మ తల్లి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో కొలువైన శ్రీ అల్లి ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో దసరా మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమ వారం సంతానలక్ష్మి దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం మూలవిరాట్ అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో ఆలయ అర్చకులు ఆనందస్వామి ఆధ్వర్యంలో జీడీ నెల్లూరు గ్రామానికి చెందిన జ్ఞానేంద్ర చారి కుటుంబ సభ్యుల ఉభయ దారులుగా ప్రత్యేక అభిషేకం నిర్వహించి, సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గాయత్రి దేవి అవతారంలో పల్లకి యువకులు గ్రామస్తులు తమ భుజాలపై మోస్తూ , పంబ వాయిద్యాలతో ఆలయ మాడవీధులలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం దాదాపు 500 మందికి జ్ఞానేంద్ర ఆచారి కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పార్థసారథి రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు గుణశేఖర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామస్తులు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందిస్తాం

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయర్

విశాలాంధ్ర-తడ: రాష్ట్రంలో అర్హులైన ప్రతి గిరిజనుడికి ఇంటి నివేశ స్థలాలు అందించేటట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ గిరిజనులకు ఎల్లవేళలా కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం తడ మండల పరిధిలోని తడ పంచాయతీ లక్ష్మి గిరిజన కాలనీలో నివసిస్తున్న గిరిజనులతో తడ పంచాయతీ కార్యాయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గిరిజనులకు అందవలసిన ప్రతి ఒక్క ప్రభుత్వ పథకం అందించేందుకు ఎస్టి కమిషన్ ఎల్లవేళలా గిరిజనులకు చేదోడుగా ఉంటుందని తెలిపారు. క్రితంలో తడ మండల పరిధిలోగల 14 మంది గిరిజనులకు తడ గ్రామంలో ఇంటి నివాస స్థలాలు అందిం చారని వాటిని గిరిజనులకు అందజేయకపోవ దంతో గిరిజనులు రాష్ట్ర ఎస్టి కమిషనుకు ఫిర్యాదు చేయ దంతో విచారణ చేపట్టేం దుకు వచ్చారు. తడ మండలం లో నివసించే గిరిజనులతో మాట్లాడారు. రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాల ద్వారా అందించే ప్రతి పథకం గిరిజన లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తడ ఎస్సి కాలనీ సమీపంలో బీసీలు గిరిజనులకు ఇంటి నివేశ స్థలాలు ఇవ్వడంపై ఎస్సీలు కోర్టుకు వెళ్లడంతో గిరిజనులకు రావలసిన ఇంటి స్థలాలు రాలేదని ఎస్టీ కమిషన్‌కి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టగా వివాదం కోర్టు పరిధిలో ఉండటం వల్ల వేరే ప్రదేశంలో ఇంటి నివేశ స్థలాలు చూపించా లనీ మండల అధికారులకు సూచిం చారు. కొంతమంది వృద్యాప్య పింఛన్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేవని తెలపడంతో వాటిని త్వరిత గతిన అందించాలని మండల అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో తడ తహశీల్దార్ శరత్ బాబు, ఎంపి డివో విజయకుమార్, సర్పంచ్ ఆర్మ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి
వంద రోజుల పాలన నభూతో నభవిష్యత్తు

- టిడిపి నేత లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 100 రోజుల పాలన నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో సాగిందని టిడిపి నేత లక్కమనేని మధుబాబు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు మాజీ మంత్రి వర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శాసనస భ్యులుగా బాధ్యతలు స్వీకరించి వంద రోజులు ఆయన సందర్భంగా లక్కమనేని మధుబాబు మాట్లాడుతూ గత వైకాపాలనలో నియోజకవర్గంలో అరాచకత్వం రాజ్యమేలిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పట్టణంలో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపి ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించారని ముక్కంటి ఆలయంలో దళారీ వ్యవస్థను నిర్మూలించి గత వైసిపి అక్రమాలకు సహకరించిన వారిపై గట్టి చర్యలు తీసుకున్నారని పారదర్శక పాలనతో ముక్కంటి ఆలయ ఆదాయం మూడు నెలల్లోనే గణనీయంగా పెంచారని ప్రస్తుతం ఆలయంలో రోజుకు సగటున 3000 రాహుకేతు పూజలు నమోదు అవుతున్న సంఖ్యను 25 వేలకు తీసుకెళ్లారన్నారు. అదేవిధంగా తన తండ్రి ఆశయ సాధన ముక్కంటి ఆలయ మాస్టర్ ప్లాన్‌కు అమలుకు ఉన్న అడ్డంకులను తొలగించి ముందుకు తీసుకెళుతున్నారని శ్రీకాళహస్తిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.140 కోట్లు పనులకు కేంద్ర ప్రభుత్వం దగ్గర అనుమతులు తీసుకొచ్చిన ఘనత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికే దక్కిందన్నారు. అదేవిధంగా దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలక ృష్ణారెడ్డి మానస పుత్రిక స్కిట్ కళాశాల వైసీపీ పాలనలో మూతప డిందని ఎన్నికల్లో హామీ మేరకు మూడు నెలల్లోనే స్కిట్ కళాశాలను జేఎన్టీయూ విలీనం చేసి వచ్చే ఏడాది అడ్మిషన్లు ప్రారంభించేందుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గ ృహాల్లో సొంత నిధులతో సమస్యలు పరిష్కరించారని పట్టణంలో గంజాయి అమ్మకాలు లాటరీ మట్కా అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపారన్నారు. శ్రీకాళహస్తి శివారు ప్రాంతం రాజీవ్ నగర్ భూ అక్రమణ లకు అడ్డుకట్ట వేసి ఏకకాలంలో 52 బృందాలతో దర్యాప్తు చేసి నిజమైన లబ్ధిదారులకు అండగా నిలిచి గత పాలనలో జరిగిన భూ అక్రమాలను వెలుగులోకి తెచ్చారన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో వరద ముంపును తప్పించేందుకు రూ.50 లక్షలతో యుద్ధ ప్రాతిపాతికన 6.5 కిలోమీటర్ల డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించి బోర్లు విద్యుత్ దీపాలను గెలిచిన 15 రోజుల్లోనే ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లోనూ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నారని తెలిపారు. శాసనసభ్యులుగా 100 రోజులు పూర్తి చేసుకొని నియోజక వర్గాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్న శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఈసందరర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అర్ధనారీశ్వరి దేవిగా శ్రీ చౌడేశ్వరి దేవి



విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని చదల శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి మూలవిరాట్టు సోమవారం శ్రీ అర్ధనారీశ్వరి దేవి అలంకరణలో దర్శనమి చ్చారు. అన్యోన్య దాంపత్యానికి నిదర్శనంగా సగం మేనితో ఒకరి వెలసిన ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు లోకం లో భార్యా భర్తలు తమలా ఆద ర్శంగా ఉండాలని సూచించిన రూపమే అర్ధనారీశ్వర రూపమని అర్చకులు భక్తులకు వివరించడం జరిగింది. నియోజకవర్గ నలుమూలల నుండి అనేకమంది భక్తులు చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయా నికి వచ్చిన భక్తులందరికీ ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏన్. వేణుగోపాల్ రెడ్డి, ఉషశ్రీ దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. ఎన్.వి.ఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి బృందం భక్తులకు సేవలందించారు.

క్వారీలో పేలుడు

- ఇద్దరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని మేళం దొడ్డి సమీపాన ఉన్న బైరాబండ వద్ద ఉన్న మేకన్ జామనపల్లి నరేంద్రబాబు క్వారీలో ప్రమాదవస్తు పేలుడు సంభవించడంతో అక్కడ ఉన్న పెద్ద నేల మట్టం కావడం అలాగే ట్రాన్స్‌ఫార్మర్ జనరేటర్ పూర్తిగా పేలుడుతో ధ్వంసం కావడం జరిగింది. ఒక్కసారిగా మంటలు సుమారు 100 మీటర్ల దూరం చెలరేగాయి దీంతో అక్కడే ఉన్న ఇద్దరు పనివాళ్ళు పుంగనూరు పట్టణానికి చెందిన ఇక్బాల్ (34) హాకీబ్ (18) మంటల ఎగిసి పడడం జరిగింది. చుట్టుపక్కల ఉన్నవారు గమనించి పుంగనూరు ప్రభుత్వ వైద్యశాల కు వారిని తరలించడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి సిమ్స్‌కు తరలించడం జరిగింది. ఇంత జరిగిన ఏ ఒక్క అధికారి అక్కడికి రాకపోవడం గమనార్హం.

జాతీయ వన్యప్రాణుల వారోత్సవ పోటీల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని ఎస్వీ జూ పార్క్ నందు జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం మరియు వ్యాస రచన పోటీల్లో విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి వ్యాస రచన పోటీల్లో టి.భావన్ కృష్ణ ప్రథమ మరియు జయసూర్య ద్వితీయ బహుమతులు, చిత్రలేఖనం పోటీల్లో తృతీయం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జూ పార్క్ అధికారులు అవార్డులను మరియు ప్రశంసా పత్రాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను విశ్వం స్కూల్స్ అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, విశ్వశ్రీ అభినందించారు.

'టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్'ను ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారమైన టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌వైఎస్ మిస్టర్ చక్రవర్తి, శ్రీరామ్ ఫైనాన్స్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చొరవ గురించి మాట్లాడుతూ, టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ని పరిచయం చేస్తున్నందుకు మేము గర్విస్తున్నా మన్నారు. ఇది వినియోగదారులందరికీ వారి ద్విచక్ర వాహనాలను కొను గోలు చేయడానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు. పండుగల సీజన్‌లో శ్రీరామ్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద ద్విచక్రవాహనాల ఫైనాన్షియర్‌లలో ఒకటి. ఈ చొరవ ఆంధ్రప్రదేశ్‌లో మా స్థానాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. తాము ఎంచుకున్న ద్విచక్రవాహనం కోసం రుణం పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేసుకోవచ్చని చాలా మందికి తెలియదన్నారు. కస్టమర్లు టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌తో వారి రుణ అర్హతను ముందుగా ధృవీకరించవచ్చు, ఫైనాన్సింగ్ అందుబాటులో ఉందని వారికి జ్ఞానాన్ని అందించి, వారి ఆదర్శ ద్విచక్ర వాహనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి టార్గెట్ ప్రేక్షకులతో టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ను ప్రోత్సహించడానికి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్ వంటి 12 రాష్ట్రాలలో విస్తృత డిజిటల్ మరియు ఆఫ్‌లైన్ ప్రచారాన్ని ప్రమోట్ చేయడానికి ప్లాన్ చేసింది. సోషల్ మీడియాలో కూడా ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రచారం ద్వారా ప్రోమోలకు మద్దతు లభిస్తోందన్నారు.

రామకుప్పంకు చెందిన ఉపాధ్యాయునికి పాన్ ఇండియా ఐకానిక్ పురస్కారం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన గణిత ఉపా ధ్యాయులు మంజునాథ్ పాన్ ఇండియా ఐకానిక్ పురస్కారంతో పాటు ఆదర్శ గురువు పురస్కారాలకు ఏక కాలంలో ఎన్నిక కావడంతో మండల పరిధిలోని ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు ఆయన సన్నిహితులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాల అధ్యాపకులకు గత నెల 8వ తేదీన రాజమండ్రిలోని ఆనంద్ రీజెన్సీ హోటల్‌లో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా 2024 సంవత్సరానికి సంబంధించి గోదావరి టాలెంట్ టెస్ట్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ దేశ వ్యాప్తంగా నిర్వహించడం అందులో సుమారు 1200 మంది అధ్యాపకులు ఎన్నిక కాగా వారిలో 125 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ పురస్కారానికి ఎన్నిక

కావడం జరిగిందని చిత్తూరు జిల్లా రామకుప్పంకు చెందిన గణిత శాస్త్రంలో ఉపాధ్యాయుడిగా తాను ఈ పురస్కారానికి ఎన్నిక కావడంతో ఈ నెల 5 వ తేదీన శనివారం రాజ మండ్రి లోని కెన్నెడి నెక్స్ట్ జెన్ ఇంటే ర్నేషనల్ స్కూల్ లో రాజమండ్రి విద్యాశాఖాధికారి మరియు ఆదిత్య విధ్యా సంస్థల డైరెక్టర్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తనకాల నాగేశ్వర రావు తదితరులు చేతుల మీదుగా ఈ అవా ర్డును అందుకోవడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఈ పురస్కారం తనకు వరించడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిం చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

వివాదాస్పద భూములు పరిష్కారం చేయలేం : తహసిల్దార్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: నిజమైన హక్కుదారులకు న్యాయం చేయడమే రెవెన్యూ అధికారుల లక్ష్యమని తహసిల్దార్ సుబ్ర హ్మణ్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం భూ సమస్యలపై పరిష్కార దిశగా రెవెన్యూ యంత్రాంగం పనిచే స్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూములు స్థలాల వివాదాల పరిష్కారం నోచుకోవడం లేదు. దీనితో నిజమైన హక్కుదారులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయానికి అర్జీదారుడు లేక లబ్ధిదా రుడు కోర్టులో సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కోసం కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడం వల్ల లబ్ధిదారుకు ఉపయోగం లేదన్నారు. గ్రామాల్లో పలు విషయాలపై భూ సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే నిజమైన లబ్ధిదారునికి న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తారన్నారు. భూ సమస్యలు చట్ట పరిధిలో ఉన్నప్పటికీ ఏమాత్రం వాటికి సంబంధించిన విషయాలపై అధికారులు చొరవచూ పేవిధంగా చర్యలు తీసుకులేమ న్నారు. వివిధ రకాలైన భూ సమస్యలతో పరిష్కారం కాని భూములు పై అర్జీదారుడు అధికారు లను బాధ్యుడిని చేయకూడ దన్నారు. ఎంతో విలువైన స్థలాలు భూ ములు వివాదాల పరిష్కారం కోసం కార్యాల యం చుట్టూ సంవత్స రాల తరబడి తిరిగినా పరిష్కారం కాక కొంతమంది కోర్టులను ఆశ్రయించి ఉన్నారు. వాటి పరిష్కారం కావా లంటే ఇరువర్గాల వారు రాజీ పడితే తప్ప పరిష్కారం కాదన్నారు. మండ లంలో అసైన్డ్ భూముల ఆక్రమణ పూర్తి స్థాయిలో పరిశీలించి హక్కుదారులకు మేలు చేకూరే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని సాగు అనుభవం లోనికి పట్టాల కోసం అధికారులు ఇబ్బంది పెట్టకూడదన్నారు. నిజమైన హక్కుదారులకు న్యాయం చేయడమే రెవెన్యూ అధికారుల లక్ష్యమన్నారు.

ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ -టాస్క్ ఫోర్స్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బాలిరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) డీఎస్పీగా జి.బాలిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఇది వరకు టీటీడీ వీజీఓగా విధులు నిర్వహించిన బాలిరెడ్డి తిరుపతిలోని టాస్క్ ఫోర్సుకు బదిలీ కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆయన టాస్క్ ఫోర్సు లోని అధికారులతో సమావేశమయ్యారు. ఎర్రచందనం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని డీఎస్పీ తెలిపారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి: గువ్వల రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రజా సమస్యలపై వెంటనే అధికారులు స్పందించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పరిపాలనా భవనంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జ్వరాలు విజృంభిస్తున్నందున పారిశుద్ధ్య చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అందుబాటులో ఉండి సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూపరమైన సమస్యలతో వచ్చిన ప్రజలకు ఆయన దగ్గరుండి తహసిల్దార్ హనుమంతు నాయక్‌తో సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి కొండూరు శ్రీధర్ రాజు(గిరి) వెంకటరమణ పంజానిపల్లిబాబునాయుడు విజయభాస్కర్‌రెడ్డి ప్రభాకర్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌కేఆర్‌చే బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఈనెల 8న బోయకొండ గంగమ్మకు ధనలక్ష్మి దేవి అలంకారం నిర్వహించనున్నారు. బోయకొండ మాజీ చైర్మన్లు ఎస్.కె వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రతీదేవి రమణారెడ్డిలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ మేరకు ఎస్‌కేఆర్ మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోట గ్రామంలో పలువురితో సమావేశం నిర్వహించారు. చంద్రమౌ ళీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చౌడేపల్లి పరిధిలోని పొదలపల్లిలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యను పరామర్శించారు. గ్రామంలో వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాల జీర్ణోద్ధరణకు కృషి చేస్తున్న ఎస్.కె వెంకటరమణారెడ్డిని పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జల్లి మనోహర్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం, తెదేపా నాయకులు నరేష్ రఘునాథ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్ రాయల్ మరో నేత గందోడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురు పంచాయతీ సెక్రటరీల బదిలీలు

పంచాయతీరాజ్ విస్తరణ అధికారిగా తరుణ్ కృషిరెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో పలువురు పంచాయతీ సెక్రటరీలను బదిలీ చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారుల బదిలీలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే కొందరు పంచాయతీ సెక్రటరీలు బదిలీ కాగా మరికొందరిని కొత్తగా నియమించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు పంచాయితీరాజ్ విస్తరణ అధికారిగా తరుణ్ కృషి రెడ్డిని నియమించారు. తొట్టంబేడు ఈఓ అండ్ ఆర్డిగా పనిచేస్తూ సత్యవేడుకు బదిలీ అయ్యారు. తిరుపతి సాయినగర్‌లో పనిచేస్తున్న రాజేష్‌ను సత్యవేడు మండలం కొల్లడంకు, ఏర్పేడు మండలం గోవిం దవరంలో పనిచేస్తున్న బాలాజీని మల్ల వారిపాలెంతూర్పు, చెన్నంపల్లిలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను చిన్నఈటిపాకం, తిరుపతి మండలం తిరుచానూరులో పనిచేస్తున్న శ్రీనివాస్ సత్యవేడు రెండో సచివాలయం, చంద్రగిరి మండలం శ్యానం బట్లలో పనిచేస్తున్న లోకేష్ను జడేరికి, చంద్రగిరి మండలం నుంచి శివయ్యను వెంకటరాజుల కండ్రికకు, మండలంలోని ఇరుగుళంలో పనిచేస్తున్న ప్రకాష్‌ను వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లికు, దాసుకుప్పం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న రమణమూర్తిని నాగలాపురం మండలం టిపి కోటకు, మదనంబేడు పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న మాధవిని పుదుకుప్పం, జడేరి పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న వాసును రేణిగుంట మండలం కృష్ణాపురానికి బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందినట్టు ఈ సందర్భంగా సత్యవేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ వివరించారు.

దుండగులును వెంటనే అరెస్టు చేయాలి

- దళిత సంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ చూపుడువేలును విరగొట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బడుగు బలహీన వర్గాల ప్రజాసంఘాల దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ ఆశయ పోరాట సమితి దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపుడువేలు విరగొట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి యావత్ దళిత జాతిపై జరిగిన దాడిగా పరిగణించాల్సి వస్తుందన్నారు. అనంతరం ఈ సంఘటన పై చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొందరలో ఇదే స్థలంలో శాశ్వతంగా మహాను భావుని విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని అందుకు బడుగు బలహీన దళిత సంఘాల నాయకులు పాల్గొని వారు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బాదూరు ఎల్లయ్య, మురళి, సురేష్, కృష్ణయ్య, గురవయ్య, బాలకృష్ణ, సుజాత, ప్రభాకర్, బాబు, గంగమ్మ, పుష్ప, లక్ష్మిలు పాల్గొన్నారు.

అరుదైన నక్షత్ర తాబేలును రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగించిన జనసేననాయకులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో అరుదైన నక్షత్ర తాబేలును జనసేన నాయకులు రక్షించారు. గత రాత్రి చిల్లకూరు నుండి గూడూరు పట్టణానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా బాబా గుడి సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలతో ప్రమాదం అంచున ఉన్న అరుదైన నక్షత్ర తాబేలును గుర్తించి జనసేన నాయకులు కాపాడారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు హరిక, చిన్న రమణయ్యకు సమాచారం ఇచ్చి గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా ఉపా ధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అటవీశాఖ అధికారులకు నక్షత్ర తాబేలును అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ కార్యాలయం వద్ద దానిని చూసేందుకు పలువురు స్థానికులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది కృష్ణయ్య, జనసేన నాయకులు మోహన్, మనోజ్, క్రాంతి, నాగార్జున, భాస్కర్, సాయి కిరణ్, తిరుపాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గరికి తీవ్ర గాయాలు



విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని ఎన్‌మ్ అగ్రహారం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక వివరాల మేరకు సూళ్లూరుపేట నుండి నాయుడుపేట వైపు మోటార్ సైకిల్‌లో మునిరెడ్డి వెళ్తుండగా వెదురు పట్టు నుండి నాయుడుపేట వైపు వస్తున్న మరో మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెదురుపట్టు రాజుపాలెం చెందిన మహాలక్ష్మి, చెంచు కృష్ణయ్యకు గాయాల య్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సుళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

ఆర్‌సి రోడ్ రైతు బజార్ -ఏఐటియుసి నూతన కార్యవర్గం ఎన్నిక

- (ఏఐటియుసి)కి అనుబంధంగా శ్రీ వినాయక రైతు బజార్ వ్యాపారస్తుల నూతన కమిటీ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి కార్పొరేషన్ పరిధిలో రాయలచెరువు రోడ్డులో గల రైతు బజార్ వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశం మార్కెట్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి, వీధి వర్తక వ్యాపారస్తుల సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, నగర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. వ్యాపారస్తులు ఎవరూ బయట మార్కెట్‌కు ఎదురుగా అమ్ముతున్న వారికి రైతు బజార్ వ్యాపారస్తులు ఎవ్వరూ కూరగాయలు, ఆకుకూరలు అమ్మ రాదని తీర్మానించడం జరిగింది. అలాగే రైతు బజార్‌కు ముందు ఎవరూ కూడా అమ్మకాలు జరగకూడదని, ముందు స్థలం మొత్తం స్కూటర్ పార్కింగుకు కేటాయించాలని అధికారులను కలిసి వినతి పత్రాన్ని సమర్పించాలని అనుకోవడం జరిగింది. అలాగే తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌కి తిరుపతి జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించి వ్యాపారస్తులకు రైతు బజార్ లోపల కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యాపారస్తుల సమస్యలపై సానుకూ లంగా స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారులు రైతు బజార్‌కి ముందు ప్రదేశం మొత్తం ఖాళీగా ఉంచాలని, రైతు బజార్లోకి వచ్చే వినియోగదారులకు తాగునీటి సౌకర్యం ఆర్‌వో వాటర్ ఏర్పాటు చేయాలని, వ్యాపారస్తులకు భోజనం చేయటానికి రెస్ట్ తీసుకోవడానికి రెస్ట్ రూమును ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానిం చడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులందరూ కలిసి సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రైతు బజార్ వీధి వ్యాపారస్తుల సంఘానికి శ్రీ వినాయక రైతు బజార్ వ్యాపారస్తుల సంఘం ఏఐటియుసికి అనుబంధంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సంగం నూతన కార్యవర్గం ఆఫీస్ బేరర్స్ 11 మంది కార్యవర్గ సభ్యులు 14 మంది. మొత్తం 25 మందితో కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎన్‌డి రవి, అధ్యక్షులుగా రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధర్మక్క, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా విజయ, కోశాధికారిగా మాధవయ్య, ఉపాధ్యక్షులుగా జయంతి, భాస్కర్ రాయల్, రాధిక సహాయ కార్యదర్శులుగా, కరుణమ్మ, వెంకటరామయ్య, లక్ష్మి కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా షాహిదా, ఎన్.కుమారి, సుమిత్రమ్మ, తిరుమలేష్, రవి, సురేంద్ర నాయుడు రమేష్, మునిరత్నం, భాస్కర్ నాయుడు, పావని, యశోద, కమల, బంగారమ్మ, సుజాతలు ఎన్నికైనారు.

పురుగు మందుల డీలర్లతో సమావేశం

విశాలాంధ్రు-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలోని ఎరువులు విత్తనాలు, పురుగుమందులు డీలర్లతో సహాయ వ్యవసాయ సంచాలకులు, సూళ్లూరుపేట, అనిత ఆధ్వర్యంలో ఆఫీస్ సూళ్లూరుపేట నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జి.అనిత మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు కొరత లేకుండా రైతులకి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఎరువులు, యూరియా సీజన్‌లో అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది లేకుండా అందించాలని సూచించారు. పురుగు మందులు కూడా ఆయా తెగుళ్ల పురుగులకు సంబంధించిన మందులు మాత్రమే ఇచ్చి రైతులకు డోసెజ్ మరియు రెండు మూడు పురుగుమందులు కలయిక గురించి రైతులకు అవగాహన కల్పించి పైర్లకు ఇబ్బంది కలిగే విధంగా ఉండకుండా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి తహసీల్దార్‌గా పూజారి శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సాధారణ ఎన్నికలు ముందు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తూ ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో తిరుపతి కలెక్టరేట్ కు బదిలి అయ్యి ఇప్పుడు తిరిగి డిప్యూటేషన్‌పై బాధ్యతలు స్వీకరించారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కరించే అధికారిగా మండలంలో మంచి గుర్తింపు ఉంది. మండలంలో పనిచేస్తున్న కేవీఆర్‌వి ప్రసాద్ రావు తిరుపతి కలెక్టరేట్‌కు డిప్యూటేషన్ పై బదిలి అయ్యారు.

అవగాహనతోనే హెచ్‌ఐవి అంతం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: 'మీకు తెలుసా' హెచ్‌ఐవి అవగాహన సదస్సులో భాగంగా నెరబైలు బస్టాండ్‌లో సిసి చంద్రకళ ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళు ఈ సదస్సుని నిర్వహించారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ హెచ్‌ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హెచ్‌ఐవి బారిన ఎవరూ పడకూడదని, హెచ్‌ఐవి రాకుండా ఉండాలంటే కండోమ్ తప్పనిసరి అని అన్నారు. మాట్లాడుతూ హెచ్‌ఐవి పరీక్ష చేయించుకుంటేనే హెచ్‌ఐవి ఉందా లేదా అని తెలుస్తుంది కావున ప్రతి ఒక్కరు హెచ్‌ఐవి పరీక్ష చేయించుకోవాలని అలాగే హెచ్‌ఐవి ఎలా వస్తుంది, హెచ్‌ఐవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్ సంస్థ ప్రతినిధి తులసి, సిసి చంద్రకళ, సంఘమిత్ర శైలజ, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

అర్ధనారీశ్వరి అలంకరణలో బోయకొండ అమ్మవారు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని శ్రీ రామపురం గ్రామంలో వెలిసి ఉండు శ్రీ గ్రామ దేవత శ్రీ మారెమ్మ వారి దేవి శరణ నవరాత్రి భాగంగా అమ్మవారికి విశేష పంచామృత అభిషేక విశేష అలంకరణ మరియు శ్రీ అర్ధనారీశ్వరి అలంకరణలో అంగరంగ వైభవంగా గ్రామస్తులు భక్తులు అలంకరణ పూజలు నిర్వహించారు. భక్తాదులు అమ్మవారి పూజలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిఎంజి

విశాలాంధ్ర-చిత్తూరు: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, పేదవారికి కుట్టు మిషన్లు నేర్పించడం పంపిణీ చేయడం ద్వారా వారికి ఆర్థికంగా నిలదొక్కుకోగల సామర్థ్యం పెరుగుతుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిఎంజి రఘురాం పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని ఇరువారం పిహెచ్ కాలనీ నందు గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ శిక్షణ ప్రాంగణం నందు టైలరింగ్ శిక్షణ, కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిఎంజి రఘురాం మాట్లాడుతూ ఐఓసీఎల్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి దోహదపడడం చాలా సంతోషంగా ఉందని, ఇదే కాకుండా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ పేద మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి కుట్టు మిషన్లు అందించడం చాలా మంచి విషయం ఇందులో శిక్షణ అందించిన ఎన్‌ఏసి వారు, కుట్టు మిషన్లు అందించిన వారు అభినందనీయులు ఇందులో లబ్ధిదారులైన మహిళలు ఈ శిక్షణను కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎసి అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ల పంపిణీ కుట్టు మిషన్లు నేర్పించే తరగతి గదుల నిర్మాణం కోసం ఐఓసీఎల్ వారు దాదాపుగా రూ. 18,65,000 ఖర్చు చేసిందని, ఇదే కాకుండా మరుగుదొడ్ల మరమ్మతులు, ఎన్‌ఏసి ప్రాంగణంలో మొక్కలు నాటడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం కూడా జరుగుతుందని ఇది ఎంతో సంతోషకరంగా ఉందని, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డీఎస్డీవో గుణశేఖర్, ఐఓసిఎల్ సీనియర్ ఆపరేషన్ మేనేజర్ నారాయణ, ఆపరేషన్ మేనేజర్ చైతన్య, ఎన్‌ఎసి ఇంచార్జ్ కుమార్, సిబ్బంది ఎస్ మునప్ప, డేవిడ్ శాంత కుమార్, వెంకటేష్ రెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ముక్కంటీ సేవలో బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ముక్కంటీశ్వర స్వామి వారిని బ్రాహ్మణ సాధికార కమిటి రాష్ట్ర కన్వీనర్ కలపటపు బుచ్చిరాంప్రసాద్ సోమవారం దర్శించుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన బ్రాహ్మణ సాధికార కమిటి రాష్ట్ర కన్వీనర్ కలపటపు బుచ్చిరాం ప్రసాద్‌కు స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం కల్పించి, వేదపండితులచే ఆశీర్వాదం చేయించారు. ఈ సందర్భంగా బుచ్చిరాంప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దూపదీపనైవేద్య పథకమునకు 10 వేల రూపాయలకు పెంపుదల చేస్తు జి.ఓ. జారీచేయడం జరిగిందన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పరిచారకుల సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే నారా లోకేష్ పాదయాత్రలో హామీ మేరకు నిరుద్యోగ వేదపండితులకు నిరుద్యోగ భృతి త్వరలోనే ఇచ్చుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా కన్వీనర్ చిత్రపు హనుమంతరావు, సురేష్ కుమార్‌లు ఉన్నారు.

జడ్పిపిఎఫ్ సమస్యల పరిష్కారానికి సీఈఓ హామీ

విశాలాంధ్ర-చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ నాయుడును సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి తిరుపతి జిల్లా ఎస్టియు శాఖ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర నేతలు గాజుల నాగేశ్వరరావు కే.ధనంజయ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జగన్నాథం, తిరుపతి డివిజన్ కన్వీనర్ వాసు, సీనియర్ నాయకులు హమీద్ భాష, వెంకటేశయ్య, మునిరాజాలు పాల్గొన్నారు. ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పి.ఎఫ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటుకు చొరవ చూపుతున్నట్లు, ఇటీవల పెండింగ్ షెడ్యూల్స్‌ను మండలాల నుండి తెప్పించుకున్నామని వాటి నిపరిశీలించి వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకను కొన్ని మండలాల నుండి, కార్యాలయాలు, ఉన్నత పాఠశాలల నుండి షెడ్యూల్సు రావాల్సి ఉందన్నారు. వెంటనే వాటిని జడ్పీ కార్యాలయానికి పంపడానికి డిడివోలు చొరవ చూపాలన్నారు. వ్యక్తిగత పిఎఫ్ ఖాతాలు క్రమబద్ధీకరించడానికి మూడు నెలలు సమయం పడుతుందన్నారు. రుణాలు తుది చెల్లింపులపై చర్యలు తీసుకుంటామన్నారు.

టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీ మాచర్ల రోశయ్య మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం రాజగోపాలపురం గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ, ప్రముఖ ఆడిటర్ మాచర్ల రోశయ్య(48) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. నెల క్రితం హైబీపీకి గురి కావడంతో స్పృహ కోల్పోయిన రోశయ్యను తిరుపతి ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజులు పాటు చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో హాస్పిటల్‌కి బంధువులు తీసుకెళ్లారు. దాదాపు 28 రోజులు పాటు అక్కడ వైద్యులు మాచర్ల రోశయ్యకు చికిత్స అందించారు. అయినా కూడా కోలుకోకపోవడంతో బంధువులు మాచర్ల రోశయ్యను అపోలో ఆసుపత్రి నుంచి చెన్నైలోనే కేవిటి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అయితే చికిత్స తీసుకుంటూ సోమవారం మధ్యాహ్నం మాచర్ల రోశయ్య మృతి చెందారు. గతంలో రోశయ్య సతీమణి రాధిక రాజగోపాలపురం సర్పంచ్‌గా పనిచేశారు. దీంతోపాటు మాచర్ల రోశయ్య కూడా జడ్పీటిసిగా పోటీ చేసి ఓటమి చెందారు. టిడిపి పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తూ ఇక్కడ పార్టీ బలోపేతానికి ఎనలేని సేవలు అందించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోను సత్యవేడులో టిడిపి విజయానికి మాచర్ల రోశయ్య సాయశక్తులా కృషి చేయడం జరిగింది. ఇదే గాక గత 15 సంవత్సరాలుగా చెన్నైలో ఆడిటర్‌గా పని చేస్తూ మాచర్ల రోశయ్య పేరు ప్రఖ్యాతలు గడించారు. మృతి చెందిన రోశయ్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్టు బంధువులు తెలిపారు. రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ సెక్రటరీ మాచర్ల రోశయ్య మృతితో రాజగోపాలపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రోశయ్య మృతి పట్ల టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పరమశివం, జిల్లా జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు సుందరామిరెడ్డి, లోకయ్య రెడ్డి, పివిపురం సుబ్రహ్మణ్యం రాజు, పట్టణ టిడిపి నాయకుడు మురళి (కోళ్ల చిన్న) జనసేన నాయకులు రూపేష్ కుమార్, బాలమురళీకృష్ణ తదితర నాయకులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

వేగంగా సిమెంటు రోడ్డు పనులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని కార్వేటి నగరం మండలంలోని కొల్లాగుంట గ్రామంలో పుత్తూరు జాతీయ రహదారి నుండి కొల్లాగుంట పాత దళితవాడ వరకు సిమెంటు రోడ్డు పనులు వేగంగా సాగుతున్నాయి. సోమవారం పిఆర్ డిప్యూటీ ఇంజనీర్ డి.ఆనంద్ రెడ్డి పర్యవేక్షణలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందరరేగా మండలంలోని సెట్టిగుంట యానాది కాలనీలో కూడా 18 లక్షలతో సిమెంటు రోడ్డు పనులు వేగంగా జరుగుఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గుంతల మయంగా ఉన్న రోడ్లు గ్రామీణ రోడ్లకు ఓ మహర్దశ వచ్చిందని డిఈ అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడంతో తమ కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో మండలంలో మంజూరైన సిసి రోడ్లను పూర్తిచేయనున్నట్లు డిఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దినేష్, టిడిపి నాయకులు పవన్ కుమార్, జయ చంద్ర, కార్యదర్శి వాసు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తులసి తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి అజిత్ కుమార్ రెడ్డి రాజీనామా

విశాలాంధ్ర-వాకాడు: సీనియర్ వైసీపీ నాయకులు వాకాడు మండలం మాజీ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి వైసీపీ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేయడంతో ఆయన అనుచరులైన కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచులు లికితి పూర్వకంగా రాజీనామా చేసినట్లు తెలిపారు.

యన్‌ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తు గడువు పెంపు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ గురుస్వామి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవటానికి ఆన్లైన్ అప్లికేషన్ ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ www.bse.ap.gov.in నందు అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. ప్రింటెడ్ నామినేల్ రోల్ మరియు ఎస్బిఐ ఫీజు చెల్లింపు రసీదులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అక్టోబర్ 17వ తేదీ లోపుగా సమర్పించాలన్నారు.ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, ఉన్నత మరియు, ప్రాథమికోన్నత, వసతి సౌకర్యము లేని ఆదర్శ పాఠశాలలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు అన్నారు. తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి 3,50,000 రూపాయల లోపు ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఓసి, బిసి విద్యార్థులు 100 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 50 రూపాయలు పరీక్ష ఫీజుగా చెల్లించాలన్నారు.ఇతర వివరాల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

పంచాయతీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు శిక్షణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: పంచాయతీ ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం సోమవారం స్థానిక స్త్రీశక్తి సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినీల్ కుమార్ ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి మోహన్ రాజు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-చిన్నగొట్టిగల్లు: చిన్న గొట్టిగల్లు మండలం భాకరాపేట లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగ గా జరుగుతున్నాయి. బాకరాపేటలో విశాలమైన స్థలంలో సర్వాంగ సుందరంగా నూతనంగా అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. బాకరాపేట స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారికి చేస్తున్న విశేష అలంకరణ చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు. అలాగే సాయంత్రం వేళ అమ్మవారి ఉత్సవిగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం అమ్మవారి పూజాలంకరణ అనంతరం అమ్మవారి పుష్ప పల్లకి సేవ కార్యక్రమం వైభవం జరిగింది. వాహనాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి విగ్రహాన్ని ప్రధాని వీధుల్లో ఊరేగించారు. ముఖ్యంగా మహిళలు పల్లకిని మోస్తూ అమ్మవారిని ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కర్పూర హారతులు ఇస్తూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

మహాలక్ష్మీ దేవిగా ముత్యాలమ్మ

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ 20 వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఐదవ రోజు భక్తులకు శ్రీ మహాలక్ష్మీ దేవి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నాయుడుపేట కు చెందిన శ్రీమతి మరియు శ్రీ పోతిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

అన్నా క్యాంటీన్‌లో తక్కువ ధరకే పేదలకు నాణ్యమైన భోజనం

బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తక్కువ ధరకే అన్నా క్యాంటీన్‌లలో పేదలకు నాణ్యమైన భోజనం లభిస్తుందని అన్నా క్యాంటీన్‌ల పరిశీలనలో బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు డయాసిస్ సెంటర్‌ను, బాలింతల వార్డును మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి అయిన బొజ్జల బృందమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు ఎక్కువ మంది పేదవారే వస్తారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని, రోగులు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు పడకూడదన్నారు. బాలింతల వార్డును పరిశీలించి వార్డులో మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అనంతరం అన్నా క్యాంటీన్‌ను సందర్శించి అన్నా క్యాంటీన్ భోజనాన్ని పరిశీలించారు. అన్నా క్యాంటీన్ నందు పేదలకు నాణ్యమైన భోజనం దొరుకుతుందని ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు మూడు పూటలా రూ.90 ఖర్చవుతున్న ఆహారాన్ని రూ.15 కే (పూటకు రూ.5 చొప్పున) అన్నా క్యాంటీన్ నందు అందిస్తున్నారని తెలిపారు. పేదవాడు రూ.5 కే కడుపునిండా భోజనం చేస్తున్నాడని అన్నారు. ఈ క్యాంటీన్లలో మెనూలోని వంటకాలే కాకుండా.. వారంలో ఒకరోజు ప్రత్యేక వంటకం ఉందన్నారు. అన్నా క్యాంటీన్‌ల నందు పేదలకు నాణ్యమైన భోజనం లభిస్తుందని, పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

'సీడ్' సంక్షేమ పథకాలు జిల్లాలో ప్రారంభించండి

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని వారి కార్యాలయం నందు కలుసుకుని తుపాకుల వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి, అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి బీసీ జాబితా నందలి సంచార కులాల వారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి 'సీడ్' ప్రత్యేక పథకాలు జిల్లా నందు ప్రారంభించమని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

రామాపురం రెవెన్యూ భూములను సర్వే చేసి హద్దులు చూపించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీ కాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి శ్రీకాళహస్తి రూరల్ మండలం, రామాపురం రెవిన్యూ దళితులకు ఇచ్చిన భూములకు సర్వే చేసి హద్దులు చూపించాలని రెవెన్యూ డివిజన్ అధికారులు శ్రీదేవికి బికెఎంయు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివకుమార్ మాట్లాడుతూ రామాపురం రెవెన్యూలో అమ్మపాలెం పుల్లారెడ్డి కండిగా తొండమనాడు ఎగువీధి తదితర గ్రామాల నిరుపేదలకు 1991 సంవత్సరంలో 400, 401, 419 మూడు బ్లాక్ లలో సుమారు 120 ఎకరాల ప్రభుత్వ భూమిలో సర్వే చేసి లబ్ధిదారులకు వారి భూములను చూపించాలని డిమాండ్ చేశారు. అప్పటినుండి ఈనాటి వరకు దళితులు వర్షాధార పంటలు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలియజేశారు. వ్యవసాయ కూలి పై ఆధారపడి బ్రతుకు ఉన్నారని ఎన్నో దపాలుగా సంబంధిత కార్యాలయాలు అధికారులు చుట్టూ ప్రదక్షిణాలు చేసినా, ఆందోళన చేసినా దళితుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం ద్వారా సాధించుకున్న భూములను అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు రామాపురం రెవిన్యూ ఉన్నటువంటి భూములను సర్వే చేసి హద్దులు చూపించాలని, లేనిపక్షంలో లబ్ధిదారులను సమీకరించి ఉధృత పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలారి మనీ, పామంజు, శ్రీనివాసులు, కిన్నెర, దశరదయ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంచడమే ఆత్రియ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం

విశాలాంధ్ర-పాలసముద్రం: రైతుల ఆదాయం పెంచడమే ఆత్రియ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం అని ఆత్రియ ఫౌండేషన్ చైర్మన్ సి. సుందర్ రాజు అన్నారు ఆయన సోమవారం నాడు మండలంలోని తిరుమలరాజుపురం లో ఆత్రియ ప్రాజెక్ట్ చిత్తూరు కి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సమాజాన్ని స ృష్టించడమే లక్ష్యంగా మొదటి దశగా 180 ఎకరాల్లో వ్యవసాయం సౌర శక్తి విద్య మరియు ఆరోగ్యాన్ని సమ్మేళనం చేస్తూ రైతులు స్థిరమైన ఆదాయాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ఫౌండేషన్ పని చేస్తుందని ఆయన అన్నారు ఇందులో రైతులు భూ యజమానుల చేతుల్లోనే భూమి ఉంటుందని పండించే పంటకు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతులకి ఆదాయం వెళ్తుందని దీనివల్ల రైతులు అధిక లాభాలు పొందుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గోపాలకృష్ణ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చును అనే ఆలోచనలో పుట్టిందే ఆత్రియ ప్రాజెక్ట్ చిత్తూర్ అని ఆయన అన్నారు అదేవిధంగా కేంద్రం నుంచి అనేక పథకాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని అతివ ృష్టి అనావ ృష్టి కలిగినప్పుడు కూడా రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా సాయం చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలని ఆయన అన్నారు. తర్వాత లిటిల్ మోర్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఫౌండర్ ఆఫ్ పిఓ శ్రీకాంత్ గణేష్, తిరుమల రాజపురం లోని పాఠశాలలో 70 మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. దీనివల్ల విద్యార్థులకు విద్య సులభతరమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూర్ ప్రాజెక్ట్ ఎండి చంద్రశేఖర్ ఫౌండేషన్ నిర్వాహకులు బాలరాజు గంగరాజు క్షత్రియ సంఘం అధ్యక్షుడు గిరిరాజు నందా గ్రూప్ చైర్మన్ రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పరిశీలించిన ఇన్‌చార్జ్ ఎంపీడీవో గిరీష్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని డిఎంపురం బియ్యం పురం దళితవాడ, మిట్ట ఇండ్లు, ఎస్ఎన్ కండిగ గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను జెసిపిల ద్వారా తొలగించారు. చెత్తాచెదారాలను ట్రాక్టర్ ద్వారా దూరప్రాంతాలకు వెళ్లి వాటిని డంపింగ్ చేశారు. డ్రైనేజీ కాలంలో బ్లీచింగ్ చల్లారు. కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో నిర్వహించగా వీటిని ఇన్చార్జ్ ఎంపీడీవో గిరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటే రోగాలకు దూరంగా ఉండవచ్చునని ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి, మాజీ సర్పంచ్వెంకట ముని, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మహా చండీ దేవి అవతారంలో నై నేరమ్మ

ఓ భక్తుడు రెండున్నర లక్షలు వితరణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని డిఎం పురంపంచాయతీ దేరా కండిగ గ్రామంలో ప్రసిద్ధి చెందిన నై నేరమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందరరేగా అర్చకులు ఏలుమలై వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొల్పి పాలు, పెరుగు, పసుపు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం ఉభయ దారులైన ఆముదాల మురళి, నైనేరి సుగుణలు సమర్పించిన పట్టు వస్త్ర సుగంధ భవిత పుష్ప మాలికలు విశేష ఆభరణాలతో మహా చండీ దేవి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందరరేగా ఆలయ అభివృద్ధికి రెండు లక్షల 50 వేల రూపాయలు ఆముదాల మురళి వితరణ చేసినట్లు ఆలయ నిర్వహకులు ఆనందుడు బుర్ర, భాస్కర్, బొబ్బిలి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందరరేగా మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతను సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు. ఊంజల సేవకు తిలకించడానికి పుత్తూరు తిరుపతి డీఎం పురం దేరాకండిగా, నాయుడు నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో జె.వెంకటయ్య, కే.కృష్ణారెడ్డి, ఏ.భీమయ్య, పి.గీత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాత సంఘమిత్ర కావాలని వెలుగు ఆఫీస్ వద్ద సభ్యులు నిరసన

విశాలాంధ్ర-గంగవరం: గంగవరం మండల కేంద్రం వెలుగు ఆఫీస్ వద్ద కీలపట్ల పోస్ట్ బండమీద జరావారిపల్లి ఎస్.ఎస్.జి. గ్రూపు సభ్యులు సుమారుగా 100 మంది దాకా నిరసన తెలిపారు. పాత సంఘమిత్ర శ్రీనివాసులే కావాలి కొత్త సంఘమిత్ర హేమ వద్దే వద్దు ఏపీఎం హరి, సీసీ గంగాధర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ, ఊరు పెద్ద మనుషులు మా సమ్మతంతో శ్రీనివాసులు అనే వ్యక్తిని సంఘమిత్రగా పెట్టుకోవడం జరిగింది, మాకు ఎటువంటి ఇనార్మేషన్ లేకుండా ఏపీఎం మరియు సిసి ఇద్దరు కలిసి వీళ్ళ ఇష్టంగా మా సంఘమిత్రను తీసేసి హేమ అనే మహిళను ఎందుకు పెట్టుకోవలసి వచ్చిందో తెలపాలన్నారు. శ్రీనివాసులు ఏమైనా తప్పు చేసి ఉంటే తీసివేయాలి కానీ ఏ తప్పు చేయని అతన్ని ఎందుకు తీసేసారు అంటూ ప్రశ్నించారు. అంతలో ఏపీఎం హరినాథ్ కార్యాలయం వద్దకు రాగా ఆయన్ను గ్రూపు సభ్యులు చుట్టుముట్టారు. గ్రూపు సభ్యులపై ఎందుకు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశారంటూ ప్రశ్నించారు. దానికి సమాదానంగా ఏపీఎం నేనైతే కంప్లైంట్ ఇవ్వలేదు అని సమాధానం ఇచ్చారు. ఒకానొక సందర్భంలో ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన మరో గ్రూపు సభ్యులకు సదరు బాధిత గ్రూప్ కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుని ఒకరినొకరు తోసుకున్నారు. జిల్లా పి.డి. వచ్చేంతవరకు ఇక్కడి నుండి వెళ్లేదే లేదంటూ గ్రూప్ సభ్యులు భీష్మించుకొని కూర్చున్నారు. రేపటి రోజున జిల్లా పి.డి. గ్రామం వద్దకే వస్తారు అక్కడే ఈ సమస్యను పరిష్కరించుకుందామని ఏపీఎం నచ్చ చెప్పడంతో రుచించని గ్రూపు సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు

జాతీయ మానవ హక్కులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పెద్దపంజాణి: పెద్దపంజాణి మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు మదనపల్లి జాతీయ రహదారి పక్కన జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మాల సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇవాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, పార్థ సారథి మాట్లాడుతూ బెరపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు చాకలి క్రిష్ణప్ప భూమిని సర్వే చేయించాలని చాలా కట్టి సంవత్సరం నుండి కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేదని, క్రిష్ణప్ప భూమితో సంబంధం లేని అగ్రకులస్తులైన త్రిలోక రెడ్డి, జనార్దన్ రెడ్డిల మాటలకు విలువిచ్చి రెవెన్యూ అధికారులు నిరుపేద కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన చాకలి ముని వెంకటప్ప భూమిని వడ్డీ భోగ్యానికి త్రిలోక రెడ్డి రాయించుకొని బాధితులు వడ్డీ అసలు చెల్లించి మూడు సంవత్సరాలు గడుస్తున్న త్రిలోకరెడ్డి, భూమికి సంబంధించిన పత్రాలు, భూమిని బాధితులు కు అప్పచెప్పకుండా నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకొని మోసం చేశాడని ఆరోపించారు. అప్పినపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ సాలమ్మ వ్యవసాయ భూమిలో అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారి సుబ్రహ్మణ్యం రెడ్డి గత ప్రభుత్వ హయాంలో జలకల ద్వారా మంజూరైన వ్యవసాయ బోరును అక్రమంగా ప్రవేశించి బోరు వేశాడని పేర్కొన్నారు. ఈ విషయంపై బాధితురాలు గత నాలుగు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదని మండిపడ్డారు. గుర్రం సుబ్రమణ్యం, శివన్న మాట్లాడుతూ ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి వికలాంగుడైన క్రిష్ణప్ప భూమికీ అడ్డుపడుతున్న త్రిలోక రెడ్డి, జనార్దన్ రెడ్డి లపై చర్యలు తీసుకుని భూమిని సర్వే చేసి క్రిష్ణప్పకు అప్పచెప్పాలన్నారు. మునివెంకటప్ప తాకట్టు పెట్టిన భూమికి డబ్బులు చెల్లించినా, అందుకు సంబంధించిన పత్రాలు, త్రిలోక రెడ్డి భూమి బాధితులకు అప్పజెప్పాలన్నారు. క్రమం తప్పకుండా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో, శీనప్ప, నాగార్జున, సాంబశివ, లక్ష్మమ్మ, సుజాత, సునీత, వెంకటేష్, ఆనంద, మావో, లోకేష్ బాధితులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కమిషనర్‌ను కలిసిన తోట కృష్ణయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: ఉమ్మడి చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చారి ఈరోజు నూతన ఎక్సైజ్ పాలసీ కోసం వేస్తున్నటువంటి మద్యం దుకాణాలు టెండర్లు కోసం వెంకటగిరి ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్కు విచ్చేసిన సందర్భముగా ఆయనను జనసేన నాయకులు విశ్రాంత ఎక్సైజ్ సీఐ తోట కృష్ణయ్య మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడమైనది.

యర్రావారిపాళ్యం ఎంపీడీవోగా వి.అరుణ

విశాలాంధ్ర- యర్రావారిపాళ్యం: యర్రావారిపాళ్యం మండలానికి నూతన ఎంపీడీవోగా సోమవారం వి.అరుణ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనస్వాగతం పలికారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

సిపిఐ, సిపిఎం పార్టీల డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం సిపిఐ పార్టీల నాయకులు కార్యకర్తలు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకొని పరిరక్షించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గిరిధర్ గుప్తా సిపిఐ నాయకులు మంజునాథ సీనియర్ నాయకుడు చెన్నకేశవులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడానికి పాల్పడడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 32 మంది కార్మికుల బలిదానాల త్యాగమే విశాఖ ఉక్కు పరిశ్రమని ఆంధ్రులు సెంటిమెంట్గా భావించే ఇలాంటి ఉక్కు పరిశ్రమను కార్మికుల శ్రేయస్సును కోరి పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు తమ రాజకీయ స్వలాభం కోసం పెత్తందారులకు పారిశ్రామికవేత్తలకు మేలు చేకూర్చడంలో భాగంగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అలాగే కేంద్ర ఎన్డిఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన పోర్టులను రైల్వే రంగాన్ని ఇంకా ఇతర రంగా సమస్యలను ఏదైతే ప్రైవేటీకరణ చేసి అమ్ముకోవడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ద్వారా సుమారు 45 వేల మంది కార్మికుల జీవనోపాధికి భద్రత లేకుండా పోతుందని రిజర్వేషన్లు కానీ ఉద్యోగ భద్రత కానీ లేకుండా వారి జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందని ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకోకుంటే తీవ్రస్థాయిలో పోరాటాలు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుర్రప్ప మహిళా సంఘం ధనమ్మ కైరునిషా సరోజమ్మ హారతి బిల్డింగ్ కార్మికుడు లక్ష్మయ్య కృష్ణప్ప రామ్మూర్తి మొదలగువారు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయంలో శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగవ రోజు సోమవారం శ్రీమహాలక్ష్మీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా నాగలాపురం మండలం కారని గ్రామానికి చెందిన మాధవి డిల్లీబాబు, మునిరత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అక్టోబర్ మూడవ తేదీ నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయ అర్చకులు కార్తికేసన్ బృందం శ్రీమరగదాంబికా అమ్మవారికి అభిషేకం, యాగశాల మండపం నందు హోమం, వేదపారాయణం, కుంకుమ పూజలు చేశారు. అనంతరం సాయంత్రము శ్రీమరగతాంబిక అమ్మవారికి పంచామృతములతో మహాభిషేకం, ధూపదీప నైవేద్యములతో మహాదీపారాధన కార్యక్రమం జరిగింది. తదనంతరం ఆలయ ఈవో లత పర్యవేక్షణలో ప్రదోష మండపం నందు అమ్మవారి ఉత్సవమూర్తికి వివిధ రకాల పుష్పములు, ఆభరణములతో అలంకరించి లలితా సహస్రనామార్చనలు,ఊంజల్ సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. నిర్వహించడం జరిగినది. ఉభయ దారులకు ఆలయ కార్యనిర్వహణాధికారిణి లత ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అవతారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7 నుండి 10 గంటల వరకు స్వామివారు గ్రామంలో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

భక్తితో వచ్చి.. సారె సమర్పించి.. శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తిరుపతి రూరల్ మండలం అవిలాల, లింగేశ్వర నగర్, సాయి నగర్, గాంధీపురం, పేరూరు, తుమ్మల గుంట పంచాయతీల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అలాగే చిన్నగొట్టిగల్లు మండలం నుంచి భాకరాపేట, చట్టేవారి పాలెం నుంచి కూడా భక్తితో సారె తీసుకుని వచ్చి స్వామి వారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సారె తెచ్చిన భక్తులను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు సాదరంగా ఆహ్వానించి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయితీ గాంధీనగర్ గ్రామంలోని ప్రభుత్వ స్థలం లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సి.మల్లవరం పంచాయతీ గాంధీనగర్‌కు చెందిన ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు రూరల్ మండలం తహసిల్దార్ రామాంజనేయులు నాయక్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. పంచాయితీ పరిధిలోని సర్వేనెంబర్ 323 లో సుమారు 30 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అతను అనుచరులు ఆక్రమించి సిమెంట్ ఇటుకలతో నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై కలెక్టర్, తహసిల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేయించి హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆక్రమణకు గురైన స్థలం విలువ మార్కెట్లో సుమారు రెండు కోట్ల వరకు ఉంటుందని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

న్యాయం చేయాలంటూ మహిళ వినతి

విశాలాంధ్ర-కోట: తనకు న్యాయం చేయాలంటు కోట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన షేక్ జమీల అనే మహిళ సిపిఐ రైతు సంఘం రాష్ట్రకార్యవర్గ సభ్యులు షానవాజ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ అజంతుల్లాఖాన్ కి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిట్టేడు గ్రామంలో సర్వే నెంబరు 297-2లో నాకు 0-71 సెంట్లు పట్టాభూమి ఉందని ఆ భూమిని 15 సంవత్సరాల నుండి ఎస్ కే.ఫయాజ్ అనే వ్యక్తి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడని అదే క్రమంలో పక్కనే ఉన్న అనాదీన భూమిని కూడా సాగుచేసుకొని కౌలు చెల్లిస్తామని చెప్పి కౌలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని,అంతే కాకుండా మాకు తెలియకుండానే దానిలో బోరు వేసుకున్నాడని అదేమని అడిగితే ఆభూమికి మీకు సంబంధం లేదు అని ఎదురు తిరుగుతున్నాడని అంతేకాకుండా నా భూమిలోకి కూడా వెళ్ళనీవకుండకుండా అడ్డు తగులుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద మహిళలైన నాకు ఎటువంటి ఆస్తులు లేవని, పెరలాసిసితో బాధపడుతున్నానని అధికారులు తనకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ముత్యాలమ్మ మూలమూర్తికి కాసుల అలంకరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఉదయం నవగ్రహ జపం, మూలమూర్తికి అభిషేకపూజలు చండీపారాయణం తదితర పూజాకార్యక్రమాలను ఆలయపూజారులు నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన పూజ ముత్యాలమ్మ అమ్మవారికి వైభవంగా జరిగింది. ఆలయ ఛైర్మెన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి సూచనలతో మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తమ సిబ్బందితో కలసి అన్ని చర్యలు తీసుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై ప్రతివారం సమీక్ష

అధికారులు బాధ్యతతో సమస్యను పరిష్కరించండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య, ట్రైనీ కలెక్టర్ హైవంశీ, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివా సులు లతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు అందించే ప్రతి అర్జీకి స్పష్టమైన సమాధానం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి చెన్నై గొడుగులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ నాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి గొడుగులను సోమవారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ ఆర్.ఆర్.గోపాల్‌జి ఆధ్వర్యంలో 9 గొడుగులను తిరుమలకు తీసుకొచ్చి శ్రీవారి ఆలయం ఎదుట టిటిడి అధికారులకు అందించారు అంతకుమునుపు ఆదివారం రాత్రి తిరుచానూరు అమ్మవారి గుడికి 2 గొడుగులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి మరియు ఆలయ డిప్యూటీవో లోకనాదం మరియు టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం: ఎస్పీ

తిరుమల పోలీస్ కంట్రోల్ రూమ్‌నందు అధికారులతో ఎస్పీ సమీక్ష

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ముఖ్య ఘట్టమైన శ్రీవారి గరుడ సేవను పురస్కరిం చుకొని అనంతపురం రేంజ్ డీఐజీ షేముషి బాజ్ పాయ్ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ముం ళీ కృష్ణ వారు భద్రతాపరమైన అంశాలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తిరుమల పోలీస్ కంట్రోల్ రూమ్ నందు పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పరమ పవిత్ర మైన గరుడ సేవను పురస్కరించుకొని రెట్టింపు ఉత్సాహంతో విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి గరుడోత్సవం దర్శనం కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. భక్తులు ఎలాగైనా గ్యాలరీలోకి వచ్చి స్వామి వారి గరుడోత్సవాన్ని చూడాలని తపన పడతారు. అప్పుడే మనం అప్రమత్తంగా ఉండి, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సము దాయించాలి. పటిష్టమైన రోప్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేసుకొని, రద్దీని క్రమబద్ధీకరించాలన్నారు. ప్రతి సెక్టర్ అధికారి తమ సెక్టర్‌లో ఉన్న గ్యాలరీలు, ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లు, క్యూలైన్లు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గరుడోత్సవం దర్శనం క్యూలైన్లు, అత్యవసర మార్గాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలనీ, అత్యవసర సమయాలలో ఇతర సెక్టార్ల అధికారులను సమన్వయ పరుచు కుంటూ సమయస్ఫూర్తిగా వ్యవహరించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రోడ్లపై అత్యవసర వాహనాలకు ఎక్కడా ఆటంకం కలగకుండా మార్గాలను నిత్యం క్లియర్‌గా పెట్టుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు, శాంతిభద్రతలు రవి మనోహర ఆచారి, నేర విభాగం నాగభూషణ రావు, తిరుమల రామక్రిష్ణ, తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్, బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్న అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

చిన్నారి అస్పియా అంజుమ్ కుటుంబాన్ని పరామర్శించిన రాజంపేట ఎంపీ

విశాలాంధ్ర - పుంగనూరు: చిన్నారి అస్పియా అంజుమ్ కుటుం బాన్ని సోమవారం రోజున రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పరామర్శించడం జరిగింది. చిన్నారి తండ్రి అజమతుల్లాకు ధైర్యం చెబుతూ మీ కుటుంబానికి వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుంగ నూరు పర్యటన ఖరారు కావడంతో ఆగ మేఘాలతో కేసులో పురో గతి సాధించారన్నారు. సకాలంలో స్పందించి ఉంటే పాపప్రా ణాలు కాపాడే అవకాశం ఉండేదన్నారు. ప్రశాంతమైన పుంగనూ రులో ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరం. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుంగనూరుకు వచ్చి న్యాయం కోసం డిమాండ్ చేస్తామని ప్రకటించాక ముగ్గురు మంత్రులు వచ్చి వారి కుటుంభాన్ని పరామర్శించి ప్రభుత్వం స్పందించి తక్షణం చర్యలు చేపట్టిందన్నారు. కేసు పురోగతి ఉండడం వలన వైయస్ జగన్మో హన్ రెడ్డి పర్యటన రద్దు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు శాంతి భద్రత పైన ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనవస రమైన విషయాలపై ఉన్న శ్రద్ధ ప్రభు త్వానికి శాంతి భద్రతలపై ప్రజా సమస్యలపై లేదన్నారు. స్థానికంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి నేను ఈ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఇప్పటికీ కర్నూల్లో ఒక అమ్మాయి మిస్సింగ్ కేసు ప్రభుత్వం చేదించలేకపో యిందన్నారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం రాజకీ యాలు మాని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాజీ చైర్మన్ ఫక్రు ద్దీన్ షరీఫ్ ,ఎంపీపీ భాస్కర్ రెడ్డి ,జెడ్పిటిసి చందా రెడ్డి యాదవ్ ,ముడ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ , నాయకులు రాజశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి ,పట్టణ అధ్య క్షుడు గంగారపు జయరాం, కౌన్సిలర్లు ,సర్పంచులు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి: ఎస్టీ కమిషన్ సభ్యులు

అధికారుల పనితీరుపై మండిపడ్డ రాష్ట్ర కమిషనర్ సభ్యులు
మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం కొత్తపల్లి గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వి.శంకర్ నాయక్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొని వచ్చారు. ఈ గ్రామంలో సుమారు 52 కుటుంబాలు ఉంటే ఇప్పటి వరకు సొంతిల్లు లేకపోవడం దారుణమన్నారు. ఈ గ్రామంలో ఉండేందుకు ఇల్లు, తాగేందుకు తాగునీరు, రోడ్లు, స్మశానం, ఎలాంటి మౌలిక వసతులు లేవని గిరిజనులు రాష్ట్ర కమిషనర్ సభ్యులు ముందు కంటతడి పెట్టుకున్నారు. ఇప్పటివరకు గిరిజన కాలనిలో ఉన్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర ఎస్టీ కమిషనర్ సభ్యుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గిరిజనులు చదువుకుంటే ప్రతి పల్లె, గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యంగా గిరిజనులు అధిక శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వాటి ద్వారా ఎన్నో సమస్యలు ఎదుర్కొని శిశు మరణాలు పెరుగుతున్నాయన్నారు. సంబంధిత అధికారులకు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట దొరవారిసత్రం మండల తహసీల్దార్ శైల కుమారి, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఎంపీడీవో, గృహ నిర్మాణ, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్ తదితర అధికారులు, ఉన్నారు.

శ్రీ కన్యకాపరమేశ్వరికి సారె సమర్పణ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కన్యకాప రమేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవముగా జరుగుతున్న దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ,సోమవారం ఆర్యవైశ్యులు అమ్మవారికి పసుపు ,కుంకుమ, చీరాతో పాటు గాజులు,పూలతో ఉన్న సారెను సమర్పించడం జరిగింది ,ముందుగా సారెను చేత పట్టుకొని ఆర్యవైశ్య మహిళలంతా పట్టణంలోని పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. జై వాసవి అంటూ అమ్మవారిని తలుచుకుంటూ ఆలయం వద్దకు చేరుకొని సారెను శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు.శ్రీ కన్యకాపరమేశ్వరి వాలెంటరీ సంఘం అధ్యక్షుడు కాకి శ్రీరామమూర్తి , కార్యదర్శి పైడి మర్రి కిషోర్ మరియు పాలక మండలి సహాయక సహకారాల తో జరుగుతున్న ఈ వేడు కల్లో ఐత శ్రీధర్, అలవల శ్రీనివాసులు, వినాయక రెడీమేడ్ అధినేత సుబ్బు, ఆళ్లపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో రాష్ట్ర మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉమెన్- చైల్డ్ వెల్ఫేర్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి జి.సంధ్యారాణి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉమెన్- చైల్డ్ వెల్ఫేర్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి జి.సంధ్యారాణికి ఆలయం వద్ద దేవస్థానం డిప్యూటీ ఇఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కన్నలి ప్రతాపరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటి ఇఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, ఏపీఆర్ఓ రవి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.